డబుల్ రోడ్డు నిర్మాణమెప్పుడో ?

- బోయినపల్లి నుంచి వేములవాడ సింగిల్‌రోడ్డుతో వాహనదారుల ఇక్కట్లు
- పెరుగుతున్న వాహనాల రద్దీ
- పట్టించుకోని అధికారులు


బోయినపల్లి అంబేద్కర్ చౌరస్తా నుంచి వేములవాడ వెళ్లేదారిలో వాహనాల రద్దీ

బోయినపల్లి: బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే సింగిల్ లేన్ రోడ్డుతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు విస్తరణ లేకపోవడంతో ప్రయాణం ఇబ్బందిగా, ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈరోడ్డుపై వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. వేములవాడ నుంచి గంగాధర, గంగాధర నుంచి వేములవాడ వెళ్లేవారు ఈ రోడ్డునే ఎంచుకుంటారు. రాజన్న ఆలయానికి పలుప్రాంతాల నుంచి భక్తులు బోయినపల్లి మీదుగానే వస్తుంటారు. సింగిల్ లేన్ రోడ్డుతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు.

పట్టించుకోని అధికారులు

బోయినపల్లి నుంచి వేములవాడ రహదారిని డబుల్ రోడ్డుగా మార్చాలని బూర్గుపల్లి, కోరెం, స్తంభంపల్లి, గుండన్నపల్లి, తడగొండ ప్రజలు కోరుతున్నారు. గతంలో పలు మండలసభల్లో డబుల్ రోడ్డుగా మార్చాలని తీర్మానాలు చేశారు. ఐదేళ్లక్రితం రూ.205.63 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో 7.04 కిలోమీటర్ల మేర సింగిల్‌రోడ్డు వేశారు. అప్పుడే డబుల్ రోడ్డుగా మార్చాలని ప్రజలు డిమాండ్ చేసినా పట్టించుకోలేదు.

పెరిగిన వాహనాల రద్దీ

గంగాధర నుంచి వయా బోయినపల్లి మీదుగా వేములవాడ వరకు వాహనాల రద్దీ పెరిగింది. ఆర్టీసీ బస్సులు, జీపులు, ఆటోలు, కార్లు, బైకులతో పాటు పలురకాల ముడి సరుకులు సరఫరా చేసే లారీలు, ట్రాక్టర్లు తదితర వాహనాల రాకపోకలు పెరగడంతో సింగిల్ లేన్ రోడ్డులో ఎదురుగా వాహనం వస్తే మరో వాహనం వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. బోయినపల్లి బస్టాండ్ నుంచి పోస్టాఫీస్, యూనియన్ బ్యాంకు, పాత సెస్ కార్యాలయ మూలల వద్ద వాహనాలు ఎదురుగా వచ్చినపుడు ట్రాఫిక్ జాం ఏర్పడుతోంది.

గుంతలమయంగా..

బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే రోడ్డులో పోస్టాఫీస్ మూలవద్ద రోడ్డు మొత్తం కంకరలేచి గుంతలమయమైంది. గుంతలో నిత్యం వర్షపునీరు నిల్వ ఉంటుంది. ఎండకొడితే వాహనాల రాకపోకలతో దుమ్ము లేస్తోంది. ఇక్కడ బీటీ వేయాలని కోరుతున్నారు. అలాగే స్తంభంపల్లి కల్వర్టు వద్ద పలుచోట్ల తారు లేచిపోయింది.

రాకపోకలకు ఇబ్బంది


బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే సింగిల్‌లేన్ రోడ్డుతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. డబుల్ రోడ్డుగా మార్చాలని పలుసార్లు అధికారులకు విన్నవించాం. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోవడం లేదు. –గుడి రవీందర్‌రెడ్డి, తడగొండ

డబుల్ రోడ్డుగా మార్చాలి


బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లేరోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలి. ఇంజినీరింగ్ అధికారులు డబుల్ రోడ్డుగా మార్చేందుకు తగు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలి. –బొజ్జ ప్రభాకర్, బోయినపల్లి

ఇరుకురోడ్డుతో ఇబ్బంది


సింగిల్‌లేన్ రోడ్డుతో ప్రయాణం ప్రమాదకరంగా ఉంది. రోడ్డు ఇరుకుగా ఉండిఎదురుగా వచ్చే వాహనాలు దాటే క్రమంలో పలుసార్లు ప్రమాదాలు జరిగాయి. ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలు పెరిగాయి. డబుల్ రోడ్డుగా మార్చాలి. –పెగ్గెర్ల మహేందర్, బోయినపల్లి

క్లుప్తంగా

31న వైద్యుల నియామక ఇంటర్వ్యూలు

సిరిసిల్ల: వేములవాడ ప్రాంతీయ వైద్యశాల, గంభీరావుపేట ఆస్పత్రుల్లో వైద్యుల పోస్టుల నియామకానికి ఈనెల 31న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పి.పెంచలయ్య తెలిపారు. ముందుగా ఈనెల 28న ఇంటర్వ్యూలు ఉంటాయని ప్రకటించామని.. కానీ 31న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మార్పును గమనించి అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు కలెక్టరేట్‌లో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.

కేసీఆర్, కేటీఆర్‌పై వ్యాఖ్యలు చేస్తే సహించం


మాట్లాడుతున్న కంచర్ల రవిగౌడ్

సిరిసిల్లటౌన్: టీపీసీసీ ఉపాధ్యక్షుడు జగ్గారెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్‌పై జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. కేసీఆర్, కేటీఆర్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమన్నారు. వద్దూరి సాయి, సూర్య, ఎస్.కె అప్రోచ్, శ్రీనివాసరావు, కిరణ్, రాజేశ్, అర్జున్, సంతోష్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

26న విగ్రహావిష్కరణ

సిరిసిల్లఅర్బన్: జిల్లాకేంద్రంలోని గ్రంథాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, వివిధ సంఘాల నాయకులు కోరారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 26న అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా గ్రంథాలయం వద్ద జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడ జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొనాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నర్సయ్య, కత్తెర దేవదాస్, బొప్పదేవయ్య, ఆకునూరి బాలరాజు, గోనె ఎల్లప్ప, రాగుల రాములు, కోల నరేశ్, దండు శ్రీనివాస్, దేవరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

250 క్యూసెక్కుల నీటి విడుదల

బోయినపల్లి: విలాసాగర్ చెరువుకు వరద కాలువనుంచి ఎత్తిపోతల ద్వారా శనివారం 250 క్యూసెక్కుల మేర నీటిని ఇరిగేషన్ శాఖ అధికారులు విడుదల చేశారు. ఎస్సారెస్పీ నుంచి వరద కాలువలోకి భారీగా నీరు విడుదలవుతున్న విషయం తెలిసిందే. విలాసాగర్ చెరువులో ఆశించినంత నీరు లేకపోవడంతోఎత్తిపోతలద్వారా నీటిని విడుదల చేస్తున్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం అశ్విని ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు అభినయ్, మహేశ్, నవనీత్, ప్రిన్సిపాల్ పద్మావతి, వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపటి నుంచి క్రీడాపోటీలు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటలో ఎస్‌జీఎస్ పాఠశాల క్రీడాపోటీలను ఈనెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు అండర్ 14 విభాగంలో 01-01-2012 తర్వాత జన్మించిన బాలబాలికలు, అండర్ 17 విభాగంలో 01-01-2009 తర్వాత జన్మించిన వారు పాల్గొనేందుకు అర్హులన్నారు. ప్రతిభ కనబర్చి విద్యార్థులను జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికచేస్తారన్నారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవం

చందుర్తి: మండలంలోని నర్సింగపూర్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం శనివారం నిర్వహించారు. భారతీయ వ్యోమగాముల గొప్పతనం గూర్చి ప్రధానోపాధ్యాయుడు జలేందర్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు. ఫొటో ప్రదర్శన చేసిన వారి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఇస్రో ఆధ్వర్యంలో నిర్వహించే భారతీయ అంతరిక్ష కార్యక్రమాలు వాటి విజయాలను, ఉపయోగాలను వివరించారు. ఉపాధ్యాయులు అనిత, రాజు, ప్రణవి, లాస్య తదితరులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్ రెడ్డికి నివాళి

సిరిసిల్ల టౌన్: కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతిపట్ల ఆపార్టీ నేతలు నివాళి అర్పించారు. శనివారం పట్టణంలోని కార్మిక భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. పార్టీ పట్టణ కార్యదర్శి పంతం రవి, కదారి రాములు, సోమ నాగరాజు, పండుగ పోశమల్లు, ఆకుల ఆంజనేయులు, చంద్రయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి


గంభీరావుపేట : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వేములవాడ: పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీజీసీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు లింగమొల్ల దర్శన్‌గౌడ్ కోరారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో చేపట్టే ఉద్యోగుల సభ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. రాష్ట్రప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్, లచ్చిరెడ్డి, రామకృష్ణ, బానాల రాంరెడ్డి, మారం లింగారెడ్డి, మల్లారం అర్జున్, సంపత్ రెడ్డి, జ్యోతి, మాలతి, పరశురాం, బాలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: సెప్టెంబర్ 1న పాత పెన్షన్ సాధన లక్ష్యంగా నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాస్‌రావు కోరారు. మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం సభ్యత్వ నమోదు నిర్వహించి మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు మార్గల రాజేశ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు బాల్‌రెడ్డి, కుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: జీవో నంబర్ 28కి వ్యతిరేకంగా శనివారం ఉపాధ్యాయులు బ్లాక్ డే పాటిస్తూ.. నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. టీజీ టీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీరా భీక్కు నాయక్ మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులు స్వామి, శైలజ, వేణుగోపాల్‌రావు, శ్రీకాంత్, మధుసూధన్, ఇబ్రహీం, రాజు, అంజన్‌రెడ్డి, రమాదేవి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి



బోయినపల్లి: భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈనెల 25న కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు గురజాల శ్రీధర్ కోరారు. కొత్తపేటలో భవన నిర్మాణ కార్మికులతో శనివారం సమావేశం నిర్వహించారు. లేబర్ వెల్ఫేర్ బోర్డు ప్రభుత్వ ఆధీనంలో నడవాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వరాదన్నారు. భవన నిర్మాణ రంగం కార్మికులు ద్యావనపల్లి కమలాకర్, చిందం శ్రీనివాస్, ఇల్లందుల రాము, చిందం వేణుగోపాల్, కుర్మ మహేశ్, లింగాల బాబు, కురుమ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ


సైకిళ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రధాని మోడీ కానుకగా ఇచ్చే సైకిళ్లను వినియోగించుకోవాలని మండల విద్యాధికారి కృష్ణహరి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపూర్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. హెచ్‌ఎం వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేశ్, నంది నరేశ్, నాయకులు బుగ్గారెడ్డి, సాగ లక్ష్మణ్, మహేశ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.


ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు


విజేతలకు పతకాలు అందజేస్తున్న అధికారులు

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్ జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న ఎస్‌జీఎఫ్ క్రీడలు శనివారం ముగిశాయి. చివరి రోజు రన్నింగ్, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ క్రీడాపోటీలు నిర్వహించారు. విజేతలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేసినట్లు ఎస్‌జీఎఫ్ కన్వీనర్, ఎంఈవో రాజిరెడ్డి తెలిపారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం రాధాకిషన్‌రావు, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, కాంగ్రెస్ ఎన్‌ఆర్‌ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, రాజు, వొరగంటి తిరుపతి, ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో పలువురు విద్యార్థులు ప్రతిభచూపి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శనివారం ఎస్సై వేముల లక్ష్మణ్ హాజరై క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో మాద్దుల మల్లేశం, భూత శ్రీనివాస్, బొంగు తిరుపతి పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.

లక్షలు వెచ్చించినా దక్కని ప్రాణం


రాజు (ఫైల్)

కోనరావుపేట: అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి ప్రాణాలు కాపాడేందుకు లక్షలు వెచ్చించినా ఫలితం దక్కలేదు. కోనరావుపేట మండలం మంగళ్లపల్లికి చెందిన సాసాల రాజు(38) గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో నెల రోజులుగా చికిత్స పొందాడు. వైద్యానికి రూ.40లక్షల వరకు ఖర్చు అయింది. అయినా ప్రాణం దక్కలేదు. కూతురు అశ్విత తండ్రి అంత్యక్రియలు నిర్వహించింది.


అంత్యక్రియలు నిర్వహిస్తున్న కూతురు

సంక్షిప్త వార్తలు

• 26న సైకిళ్లు పంపిణీ

వేములవాడ : ప్రధాని మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 26న సైకిళ్ల పంపిణీ చేయనున్నట్లు బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. శనివారం పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించిన అనంతరం భీమేశ్వరగార్డెన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో దాదాపు 2వేల సైకిళ్ల పంపిణీ కార్యక్రమం బండి సంజయ్ చేతులమీదుగా ప్రారంభించి 10వ తరగతి విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణశాఖ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, నాయకులు కృష్ణస్వామి, గుంటి కనకయ్య, బోనాల శివ, గడ్డమీద శ్రీను, పిన్నింటి హన్మండ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

• నియామకం


రాజిరెడ్డి

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన చందుపట్ల రాజిరెడ్డి రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. తన నియామకానికి సహకరించిన రైస్ మిల్లర్లకు రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లారెడ్డిపేటలో బీ జే పీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

• రేషన్ కార్డులు పంపిణీ

తంగళ్లపల్లి: మండలకేంద్రం, పాపయ్యపల్లెలో రేషన్ కార్డులను కాంగ్రెస్ నాయకులు శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ.. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అన్నారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నర్సింగం గౌడ్, మచ్చ శ్రీనివాస్, పెద్దూరి తిరుపతి, రాజు, ప్రశాంత్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

• ఏబీవీపీ నాయకుల ధర్నా

ఇల్లంతకుంట: మండలంలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు శనివారం రహీంఖాన్ పేటలో ధర్నా చేశారు. రహీంఖాన్‌పేట ఆదర్శపాఠశాలకు వెళ్లేదారిలో చౌరస్తా వద్ద ఏబీవీపీ నాయకుడు అక్కెం నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి బైఠాయించారు. ఎస్సై అశోక్ చేరుకొని ధర్నాను విరమింపజేశారు. ఏబీవీపీ నాయకుడు అక్కెం నాగరాజును పోలీసులు అరెస్టు చేసి అనంతరం వదిలిపెట్టారు

• విద్యుత్ తీగలకు దూరంగా ఏర్పాటు చేయాలి

తంగళ్లపల్లి: వినాయక మండపాలను విద్యుత్ తీగలకు దూరంగా ఏర్పాటు చేయాలని సెస్ ఏఈ మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. విగ్రహాలను తీసుకు వచ్చేటప్పుడు కర్రలతో విద్యుత్ తీగలను లేపకుండా సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. మండపాలకు విద్యుత్ పర్మిషన్ తీసుకోవాలన్నారు.

• స్వగ్రామానికి వలసజీవి మృతదేహం


రాజయ్య (ఫైల్)

వేములవాడఅర్బన్: ఉపాధికోసం గల్ఫ్‌కు వెళ్లిన వలస జీవి మృతిచెందడంతో నాంపల్లిలో విషాదం నెలకొంది. వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లికి చెందిన దండుగుల రాజయ్య(45) సౌదీ అరేబియాకు వెళ్లాడు. గతనెల 30న గుండెపోటుతో అక్కడే మృతిచెందాడు. రాజయ్య మృతదేహం శని వారం స్వగ్రామానికి చేరుకుంది. దీంతో ఇంటికి పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీ రుమున్నీరయ్యారు. మృతునికి భార్య,పిల్లలు న్నారు.

• రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వేములవాడరూరల్: మండలంలోని నాగాయపల్లి వద్ద ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో డ్రైవర్‌కు గాయాలైనట్లు ఎస్సై అంజయ్య తెలిపారు. వేములవాడకు చెందిన యువకులు కోరుట్లనుంచి వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్‌లో తీసుకెళ్తుండగా రుద్రంగి నుంచి వేములవాడకు వెళ్తున్న ఆటో మూలమలుపు వద్ద ట్రాక్టర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఎస్సై సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని కేసు నమోదు చేశారు.

• తాళం వేసిన ఇంట్లో చోరీ

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన ముష్కం లింబాద్రి ఇంట్లో చోరీ జరిగింది. ఇంటి తాళం పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బీరువాలోని రూ.28 వేల నగదు, 17 తులాల వెండి నగలు మొత్తం కలిపి రూ.40 వేల వరకు అపహరణకు గురైనట్లు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై ప్రశాంత్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి


ముస్తాబాద్: మాట్లాడుతున్న సీఐ మొగిలి


వేములవాడరూరల్: మాట్లాడుతున్న రూరల్ సీఐ శ్రీనివాస్

ముస్తాబాద్: గణేశ్ నవరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు. మండలకేంద్రంలో గణేశ్ మండపాల నిర్వాహకులతో శనివారం సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రి వేళల్లో ఉండాలని, డీజేలు పెట్టవద్దని సూ చించారు. మండపాలు నిర్మించే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు. మండలకేంద్రంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో మండపాల నిర్వహకులతో సమావేశమయ్యారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సై ఉపేంద్రాచారి, గణేశ్ మండప నిర్వహకులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: గణేశ్ నవవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సమావేశంలో వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య, అన్ని గ్రామాల గణేశ్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

కోనరావుపేట: గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండపాల నిర్వాహకులతో సమావేశమయ్యారు. మండపాల నిర్వహణకు ఆర్గనైజర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వివరించారు. ఎస్సై ప్రశాంత్‌రెడ్డి, సిబ్బంది, ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలోని రెడ్డి సంఘంలో వినాయక మండపాల నిర్వాహకులతో ఎస్సై రమాకాంత్ సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, డీజే సౌండ్లతో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఆర్‌ఐ సత్యం, సెస్ ఏఈ ఆనంద్‌కుమార్, మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

సాగునీరు, యూరియా అందించడంలో విఫలం



ఇల్లంతకుంట: రైతులకు సాగునీరు, యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. మండలంలోని అనంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్ వద్ద బీఆర్‌ఎస్ మండల నాయకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలోని బీడు భూములకు సాగునీరందించిన అపర భగీరథుడు కేసీఆర్ అన్నారు. మధ్యమానేరు కుడికాలువ ద్వారా ఇల్లంతకుంట, గన్నేరువరం, బెజ్జంకి, మండలాల్లోని చెరువులు, కుంటలు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, చెరుకుపల్లి రాజిరెడ్డి, ఒగ్గు నర్సయ్య, కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, ఉడుతల వెంకన్న, బిళ్లవేని పరుశురాం, సాదుల్, బాలాగౌడ్, రవి, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

లింకు రోడ్డు పనులు పూర్తిచేయాలి


వేములవాడ రూరల్ : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వేములవాడరూరల్: గ్రామాల్లో ఏళ్లక్రితం ప్రారంభించిన లింక్ రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోయాయని, వెంటనే పూర్తిచేయాలని బీజేపీ నాయకులు అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేశ్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మల్లారం, అచ్చన్నపేట గ్రామాలను కలుపుతూ మర్రిపల్లి మీదుగా రోడ్డు పనులు ప్రారంభించి మధ్యలోనే నిలిపివేశారని, చెక్కపల్లి నుంచి వట్టెంల వరకు లింకురోడ్డు పనులను పూర్తిచేయాలన్నారు. సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం, మండల అధికార ప్రతినిధి నరేందర్, ప్రధాన కార్యదర్శులు తోట శేఖర్, వనపర్తి పరశురాములు, గ్రామాల బూత్ అధ్యక్షులు, గ్రామస్తులు ఉన్నారు.

రుద్రంగి: బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణవత్తుల వేణు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ పుష్పలతకు వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... యూరియాను బ్లాక్‌లో విక్రయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అంగడిబజార్, పలు వీధుల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని, ఇందిరా చౌక్ బస్టాండ్, అంగడిబజార్‌లో పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రయాణికులు, గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇక్కడ బీజేపీ నాయకులు, తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తయ్యేలా చూడాలి



తంగళ్లపల్లి: ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణ అన్నారు. మండంలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్లపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని పూర్తిదశకు వచ్చాయో ఆరాతీశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు అవగాహన



వీర్నపల్లి: బీడీ కార్మికుల ఉపకార వేతనాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంపీడీవో బీరయ్య, లేబర్ కార్మికఅధికారి నజీం ఆధ్వర్యంలో రైతువేదికలో అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలను బీడీ కార్మిక కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 6నుంచి పదో తరగతి విద్యార్థులు ఈనెల 31లోపు, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులు అక్టోబర్ 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తహసీల్దార్ ముక్తార్ పాషా, లేబర్ కార్మిక కార్యాలయ సిబ్బంది మహేశ్, పంచాయతీ కార్యదర్శులు, బీడీ కార్మికులు, తదితరులున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ముస్తాబాద్: మద్దికుంటలో ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. మానేరు వాగునుంచి ఎలాంటి అనుమతులు లేకుండా శనివారం ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని ఠాణాకు తరలించామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

విజయవంతం చేయాలి

బోయినపల్లి: చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టే జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని గంగాధర మండల ఉప్పరమల్యాల నుంచి మధురానగర్ వరకు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణకుమార్, ఎమ్మెల్యే సత్యం తదితరులు జనహిత పాదయాత్రలో పాల్గొంటారన్నారు. మండలం నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, తరలిరావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిట్టల రమేశ్, నాయకులు కొప్పుల నగేశ్, ద్యావ మహిపాల్ రెడ్డి, నల్లమోహన్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలు తొలగింపు

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్ల నుంచి వేములవాడ, సనుగుల వైపు వెళ్లే ప్రధాన రహదారిలో చెట్ల కొమ్మలు రోడ్డుపైకి వచ్చాయి. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో వట్టిమల్లలోని నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో శనివారం సనుగుల రోడ్డు నుంచి ఎల్లమ్మ ఆలయం వరకు రోడ్డుపైకి వస్తున్న చెట్ల కొమ్మలను తొలగించారు. యూత్ అధ్యక్షుడు గుండా శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఉప్పరి ప్రణయ్, యూత్ సభ్యులు వడ్నాల గణేశ్, వరాల పెద్దవిజయ్, వరాల చిన్న విజయ్, పాలకుర్తి మనోజ్, జెట్టి అశ్వంత్, జెట్టి జశ్వంత్, లకావత్ కార్తీక్, పూల్లూరి రాజేశ్, జెట్టి శశి, దీటి సాయి యూత్ సభ్యులు పాల్గొన్నారు.